పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

ఎన్టీఆర్ స్టేడియంలో గణతంత్ర వేడుకలకు హాజరైన ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్, ఎంపీ బలరాంనాయక్, ఎమ్మెల్యే మురళీనాయక్

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

ప్రత్యేక వేషధారణలో చిన్నారులు

ప్రత్యేక ప్రదర్శన ఇస్తున్న విద్యార్థులు

షీ టీమ్ పోస్టర్స్ ఆవిష్కరిస్తున్న ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

జిల్లా ప్రజా పరిషత్, హనుమకొండ.
టెండరు నోటీసు

ఆర్.సినెం.ఎ8/3938/2014 తేది.25.01.2025

ఇందుమూలముగా సమస్త ప్రజలకు మరియు వ్యాపారస్తులకు తెలియచేయునది ఏమనగా జిల్లా ప్రజాపరిషత్, హనుమకొండ ఆధీనములో గల ఈ క్రింద తెలుపబడిన షటరులను నెలసరి అద్దెపై (3) సంవత్సరముల కాలమునకు కేటాయించుటకు గాను టెండరులను ఆహ్వానించుచున్నాము.

1. హనుమకొండ -హైదరాబాద్ మెయిన్ రోడు సైడ్ షటర్ నెం.4,5,6 & 7 (సుబేదారీ పోస్ట్ ఆఫీసు పక్కన)
2. హనుమకొండ -హైదరాబాద్ మెయిన్ రోడు సైడ్ మొదటి అంతస్తులో (754.16 +732.11 Sft.) (సుబేదారీ పోస్ట్ ఆఫీసు పక్కన)
1. జూలైవాడ రోడు సైడ్ షటర్ నెం.1,2 & 3

టెండర్లు సమర్పించుటకు నిర్ణయించిన తేదీలు

1. టెండర్ దరఖాస్తు స్వీకరించుటకు ఆఖరు తేది.	: 01.02.2025 సా 5.00 గంటల వరకు
2. టెండర్ షెడ్యూలు పంపిణీ చేయు తేది.	: 04.02.2025 సా 5.00 గంటల వరకు
3. పూర్తి చేసిన టెండర్లను స్వీకరించుటకు ఆఖరు తేది.	: 06.02.2025 సా 5.00 గంటల వరకు
4. టెండర్ తెరుచుట & పరిశీలించుట తేది.	: 07 .02.2025 మ 3 .00 గంటలకు

ఇతర వివరములకు కార్యాలయ పని వేళలలో కార్యాలయం నందు సంప్రదించగలరు.

సం/- ముఖ్య కార్యనిర్వహణాధికారి
జిల్లా ప్రజాపరిషత్, హనుమకొండ.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, VALUGUBELLY RANGA REDDY (New Name), R/o H.No. 1-165, Kammepalli Village, Narsampet Mandal, Warangal Dist, 506331. Telangana State, India,, Have Changed my name from VALGUBELLI RANGAREDDY (OLD NAME), To VALUGUBELLY RANGA REDDY (New Name) for all purposes.

CHANGE OF NAME
I, VALUGUBELLY SAR REDDY, s/o, VALUGUBELLY MALLA REDDY R/o H.No. 1-165, Kammepalli Village, Narsampet Mandal, Warangal Dist, 506331. Telangana State, India,, Have Changed my name from VALGUBELLI SAR REDDY, S/O. V. MALLAREDDY(OLDNAME), To VALUGUBELLY SAR REDDY, s/o VALUGUBELLY MALLA REDDY (New Name) for all purposes.

WANTED
jobs Apply Now!
★MEDICAL SHOP STAFF (Experienced.), System Operators (Exp.), Hospital Administrators (Exp.), LAB-Technicians (Exp.), OT-Technicians (Exp.)
Cont: Guardian Hospital, Wgl. 12 to 2 PM.
NTW-467

CHANGE OF NAME
I, VALUGUBELLY LACHAMMA (New Name), R/o H.No. 1-165, Kammepalli Village, Narsampet Mandal, Warangal Dist, 506331. Telangana State, India,, Have Changed my name from VALGUBELLI LACHAMMA (OLD NAME), To VALUGUBELLY LACHAMMA (New Name) for all purposes.

★త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327012-All

CHANGE OF NAME
I, VALUGUBELLY SHIRESHA (New Name), R/o H.No. 1-165, Kammepalli Village, Narsampet Mandal, Warangal Dist, 506331. Telangana State, India,, Have Changed my name from VALGUBELLI SHIRISHA (OLD NAME), To VALUGUBELLY SHIRESHA (New Name) for all purposes.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

డోర్నకల్: జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ కృష్ణవేణి

కురవి: 76మీటర్ల జెండాతో మోడల్ స్కూల్ విద్యార్థుల ర్యాలీ

నెల్లికుదురు : బ్రాహ్మణకొత్తపల్లిలో 45అడుగుల జెండాతో విద్యార్థులు

కేసముద్రం: జాతీయ జెండాకు వందనం చేస్తున్న చైర్మన్ సంజీవరెడ్డి

ఘనంగా గణతంత్ర వేడుకలు

జిల్లా వ్యాప్తంగా మువ్వన్నెల జెండా రెపరెపలు

నమస్తే నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా ఆదివారం 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. కలెక్టరేట్‌లో కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ జాతీయ జెండా ఎగురవేశారు. పోలీసులు పరేడ్ నిర్వహించారు. ఏఆర్ పీసీ పోతుల రాముకు అతి ఉత్కృష్ట సేవా పథకాన్ని అందజేశారు. జడ్పీ కార్యాలయంలో జడ్పీ సీఈవో పురుషోత్తం, మండల పరిషత్‌లో ఎంపీడీవో రఘుపతిరెడ్డి, ఆర్టీసీ డిపో మేనేజనర్ శివప్రసాద్, జిల్లా ఇంటర్మీడియట్ ఆఫీస్‌లో మదార్ జాతీయ జెండాను ఎగురవేశారు.

కేసముద్రం మార్కెట్ కార్యాలయం వద్ద చైర్మన్ గంట సంజీవరెడ్డి, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ దామోదర్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో క్రాంతి, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై మురళీధర్‌రాజు, వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఏవో వెంకన్న, ఎమ్మార్సీ వద్ద ఎంఈవో యాదగిరి, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు నజీర్ హమ్మద్, శ్రీశక్తి భవనంలో ఏపీవో రాజవీర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రదానోపాధ్యాయులు, గ్రామ పంచాయితీలలో ప్రత్యేక అధికారులు జండా ఆవిష్కరించారు. డీటీ ఎర్రయ్య, గ్రామ పెద్దలు నీలం దుర్గేశ్, రావుల శ్రీనాథ్‌రెడ్డి, సంకపల్లి జనార్ధన్ రెడ్డి, ఓలం కృష్ణమూర్తి, కముటం శ్రీనివాస్, సట్ల వెంకన్న, గుగులోత్ వీరునాయక్, సంజీవ, బానోత్ వెంకన్న ఉన్నారు.

గూడూరు మండలం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్వేత, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై గిరిధర్‌రెడ్డి, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ చల్లా లింగారెడ్డి, బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో చీదురు వెంకన్న, రామమల్ల వెంకన్న, చిట్టి వెంకన్న జాతీయ జెండాను ఆవిష్కరించారు.

డోర్నకల్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ వెంకటస్వామి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్‌రావు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కృష్ణవేణి, పీహెచ్‌సీలో డాక్టర్ సద్విజ, పోలీస్ స్టేషన్‌లో సీఐ భూక్యా రాజేశ్, పశు వైద్యశాలల్లో డాక్టర్ నాగేశ్వరరావు జాతీయజెండా ఆవిష్కరించారు.

గార్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మంగమ్మ, తహసీల్దార్ రవీందర్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రియాజ్ పాషా, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ వడ్ల మూడి దుర్గాప్రసాద్, వ్యవసాయ కార్యాలయంలో ఏవో మురళీమోహన్ జాతీయజెండా ఆవిష్కరించారు.

నర్సింహులపేట మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగరాజు, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ సంపెట రాము, పోలీసు స్టేషన్‌లో ఎస్సై సురేశ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

పెద్దవంగర మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామాలలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు.

పెద్దవంగర తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మహేందర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వేణు మాధవ్, పోలీస్ స్టేషన్ లో ఎస్సై క్రాంతికిరణ్ జాతీయ జెండా ఎగురవేశారు.

బయ్యారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విజయ, ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్ దైవాదీన, పోలీస్ స్టేషన్‌లో సీఐ రవికుమార్, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏవో రాంజీనాయక్, అటవీశాఖ కార్యాలయంలో ఎఫ్ఆర్‌వో సువత్సలారెడ్డి, సొసైటీలో చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

చిన్నగూడూరు రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ మహబూబ్‌అలీ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ఝాన్సీ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రామారావు, హైస్కూల్‌లో ఎంఈఓ రవికుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

దంతాలపల్లి తహసీల్దార్ చంద్రరాజేశ్వర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వివేక్‌రాం, అంబేద్కర్ సెంటర్‌లో అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు శ్రావణ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

కురవి మండలం నేరడ మోడల్‌స్కూల్, కళాశాలలో ప్రిన్సిపాల్ వై శ్రీకాంత్ జాతీయ జెండా ఎగురవేశారు. డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రాంచంద్రూనాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు శ్రీరాములు సొంత ఖర్చుతో సమకూర్చిన 76మీటర్ల జెండాతో చేసిన ర్యాలీని ఎమ్మెల్యే వీక్షించారు. కురవి ఆలయ చైర్మన్ కొర్సు రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు. కురవి తహసీల్దార్ సునీల్‌రెడ్డి, ఎంపీడీవో వీరబాబు, ఎస్సై సతీష్, సీరోలు తహసీల్దార్ శారద, ఎస్సై నగేష్ జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులు ర్యాలీలు తీశారు. మోడల్ స్కూల్ విద్యార్థులు 76 మీటర్ల జాతీయ జెండాతో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. మోడల్ ప్రిన్సిపాల్ వై.శ్రీకాంత్, జెండా దాత శ్రీరాములు పాల్గొన్నారు.

గంగారం తహసీల్దార్ కార్యాలయంలో మేజిస్ట్రేట్ సత్యనారాయణ, ఎమ్మార్సీలో ఎంఈవో రమాదేవి, అటవీశాఖ కార్యాలయంలో రేంజర్ శ్రీనివాస్, గిరిజన బాలికల పాఠశాలలో హెచ్ఎం కాంతారావు, కేజీబీవీలో ఎస్ఓ సుజాత, పీహెచ్‌సీలో వైద్యురాలు ప్రత్యూష జాతీయ జెండా ఆవిష్కరించారు.

మరిపెడ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ డీ సైదులు, పురపాలక సంఘం కార్యాలయంలో కమిషనర్ కే నరేష్‌రెడ్డి, మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో విజయ, పోలీస్ స్టేషన్‌లో సీఐ రాజ్‌కుమార్ గౌడ్, ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్ రవి జాతీయ జెండా ఎగురవేశారు.

ఇనుగుర్తి తహసీల్దార్ కార్యాలయంలో డీటీ ఆకుల రవి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచించారు.

నెల్లికుదురు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కె.రాజు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బాలరాజు, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై చిర్ర రమేశ్‌బాబు, ఎమ్మార్సీలో మండల విద్యాశాఖ అధికారి ఏ.రాందాస్, మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ డాక్టర్ జీ.ఉపేందర్‌రావు, బీఆర్ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి, మండల వైద్యాధికారి శారద జాతీయ జెండా ఆవిష్కరించారు. బ్రాహ్మణకొత్తపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు 45 అడుగులు జాతీయ జెండాను గ్రామ ప్రధాన వీధుల్లో ప్రదర్శించారు. నైనాల పాఠశాలలో క్రీడా పోటీల్లో విజేతలకు స్థానికుడైన చిర్ర శ్రీను రూ.7వేలు, దండెంపల్లి సాయిలు, కంపపాటి యాకన్న, ఆకుల అనిల్, పెరుమాండ్ల ప్రశాంత్, చట్ల శ్రీనివాస్, యాసం వెంకన్న, ఆకుల యాకన్న ఒక్కొక్కరు రూ.వెయ్యి చొప్పున రూ.15వేల విలువైన బహుమతులు అందించారు. శ్రీరామగిరిలో పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. మండల ప్రత్యేకాధికారి, ఉద్యానవన, పట్టుపరిశ్రమ జిల్లా అధికారి జీ.మరియన్న పాల్గొన్నారు.

ఎన్టీఆర్ స్టేడియంలో..

మహబూబాబాద్ రూరల్: పట్టణంలో 76వ గణతంత్ర వేడుకలు ఆదివారం ఎన్టీఆర్ స్టేడియంలో ఘనంగా జరిగాయి. కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ హాజరై జాతీయ జెండాను ఎగుర వేశారు. పోలీస్‌ల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు పథకాలను చేరుస్తోందన్నారు. జిల్లాలో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా 438 పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించిందని చెప్పారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళా శక్తి క్యాంటీలను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. పోలీస్, ఎక్సైజ్ శాఖల ద్వారా గుడుంబా రహిత జిల్లాగా చేసేందుకు తండాల్లో స్పెషల్‌డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ప్రభుత్వ విప్ రామచంద్రూనాయక్, ఎంపీ బలరాంనాయక్, ఎమ్మెల్యే మురళీనాయక్, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డితో కలిసి స్వాతంత్ర్య సమరయోధులను ఘనంగా సన్మానించారు. జిల్లాలోని కేజీబీవీ, మన్నెగూడెం ప్రభుత్వ బాలుర పాఠశాల, మైనార్టీ కళాశాల, సోషల్ వెల్ఫేర్ పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వివిధ శాఖల స్టాల్స్‌ను కలెక్టర్ సందర్శించారు. జిల్లాలోని ఉత్తమ అధికారులకు ఎంపీ, ఎమ్మెల్యేల చేతులమీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు. ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, వీరబ్రహ్మచారి పాల్గొన్నారు.

ఎన్టీఆర్ స్టేడియంలో జాతీయ జెండా ఆవిష్కరించి వందనం చేస్తున్న కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

కురవి: నేరడ మోడల్‌స్కూల్‌లో జెండా వందనంలో పాల్గొన్న డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రాంచందర్‌నాయక్

నర్సింహులపేట: తహసీల్దార్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న తహసీల్దార్ నాగరాజు, అధికారులు

ఇనుగుర్తి: జాతీయజెండా ఆవిష్కరిస్తున్న డీటీ ఆకుల రవి

మరిపెడ: జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ సైదులు

పెద్దవంగర: బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ నాయకులు

చిన్నగూడూరు: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ మహబూబ్‌అలీ

గూడూరు: జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ శ్వేత

కేసముద్రం: జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ దామోదర్

బయ్యారం: జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ విజయ

గంగారం: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ సత్యనారాయణ

గార్ల: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ రవీందర్

దంతాలపల్లి: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ చంద్రరాజేశ్వర్

ఉత్తమ అధికారిగా అవార్డు అందుకుంటున్న మరిపెడ ఎస్సై సతీష్, ప్రశంసాపత్రం అందుకుంటున్న స్పెషల్ బ్రాంచ్ ఏఎస్సై సంజీవరెడ్డి

జాతీయ జెండాకు వందనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

త్యాగాలను స్మరించుకోవాలి

మహబూబాబాద్ రూరల్: మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జాతీయజెండాను ఎగురవేశారు. రాజ్యాంగ రచయిత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గొప్పతనం, రాజ్యాంగం గురించి వివరించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పర్కాల శ్రీనివాస్ రెడ్డి, ముత్యం వెంకన్న, ఎండీ సలీం, మహబూబ్ పాషా, రఘు, గోపీ, మురళీ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ప్రభుత్వ విప్ రాంచంద్రూనాయక్
- జిల్లాలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాల ప్రొసీడింగ్స్ పంపిణీ ప్రారంభం

నమస్తే నెట్‌వర్క్, జనవరి 26: సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని ప్రభుత్వ విప్ రాంచంద్రూనాయక్ అన్నారు. కురవి మండలం కొత్తూరు(జీ), సీరోలు మండలం బూర్గుచెట్టుతండా, నర్సింహులపేట మండలం వంతడపల, దంతాలపల్లి మండలం రామవరం, మరిపెడ మండలం లునావత్ తండా, చిన్నగూడూరు మండలం తుమ్మల చెరువు తండాలో ఆదివారం రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డుల అందజేత పథకాలను ప్రారంభించారు. లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. వందశాతం రుణమాఫీ జరగలేదనేది వాస్తవమేనని చెప్పారు. పెంచిన నూతన పెన్షన్లు ఇవ్వాల్సి ఉందన్నారు. కురవి మండల ప్రత్యేక అధికారి నర్సింహస్వామి, ఎంపీడీవో వీరబాబు, తహసీల్దార్ సునీల్‌రెడ్డి, కార్యదర్శి దివాకర్, ఏవో నర్సింహారావు, ఆర్ఐ లక్ష్మీ, చందర్, యాకాంబ్రం పాల్గొన్నారు. వంతడపలలో తొర్రూరు ఆర్డీవో భాస్కర్, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో మాధవి, ఏవో విజయ్‌కుమార్, ఎంఈవో రామ్మోహన్‌రావు ఉన్నారు. రామవరంలో ఆర్డీవో గణేశ్, తహసీల్దార్ చంద్రరాజేశ్వర్, ఎంపీడీవో వివేక్‌రాం, పీఏసీఎస్ చైర్మన్ రాము, ఏఎంసీ వైస్ చైర్మన్ గుగులోత్ భట్టునాయక్, మార్త శ్రీనివాస్, వెంకన్న పాల్గొన్నారు. లునావత్ తండాలో తాము అర్హులైనప్పటికీ జాబితాలో పేరు ఎందుకు లేదని ప్రశ్నిస్తుండగా పోలీసులు వారిని అక్కడి నుంచి లాక్కెళ్లారు. తొర్రూరు ఆర్డీవో గణేశ్, ఎంపీడీవో విజయ, ఏఈవో వీరాసింగ్, ఎంపీవో సోమ్లనాయక్, ఆర్ఐ శరత్‌చంద్రగౌడ్ పాల్గొన్నారు. తుమ్మల చెరువుతండాలో తహసీల్దార్ మహబూబ్‌అలీ, ఎంపీడీఓ రామారావు, ప్రత్యేకాధికారి భీమ్లానాయక్ ఉన్నారు.

కేసముద్రం మండలం గాంధీనగర్‌లో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి సంక్షేమ పథకాల ప్రొసీడింగ్ కాపీలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్, ఎంపీ పోరిక బలరాంనాయక్, కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రాంనాథ్‌కేకన్, ఆర్డీవో కృష్ణవేణి, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, తహసీల్దార్ దామోదర్, ఎంపీడీవో క్రాంతి, డీటీ ఎర్రయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్లు అల్లం నాగేశ్వరరావు, అంబటి మహేందర్‌రెడ్డి ఉన్నారు.

బయ్యారం మండలం నామాలపాడు, గార్ల మండలం ఆర్ఎన్ తండాలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదివారం లబిదారులకు సంక్షేమ పథకాల ప్రొసీడింగ్ కాపీలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, తహసీల్దార్ విజయ, సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్లు, గార్ల ఎంపీడీవో మంగమ్మ, తహసీల్దార్ రవీందర్, పీఏసీఎస్ చైర్మన్ దుర్గాప్రసాద్, పాల్గొన్నారు.

తొర్రూరు మండలం ఖానాపురంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి లబ్ధిదారులకు సంక్షేమ పథకాల ప్రొసీడింగ్ కాపీలను పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలతో ప్రయోజనం పొందాలన్నారు.

కేసముద్రం: లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందిస్తున్న ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి

కురవి: కొత్తూరు(జీ)లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్

బయ్యారం: లబ్ధిదారుకు రేషన్‌కార్డు మంజూరు పత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

తొర్రూరు: ఖానాపురంలో మాట్లాడుతున్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

మరిపెడ: జాబితాలో పేర్లు రాకపోవడంతో అడుగుతున్న వారిని లాక్కెళ్తున్న పోలీసులు


ఇనుగుర్తి మండలం పాతతండాలో అర్హుల పేర్లు జాబితాల్లో లేవని అధికారులను నిలదీస్తున్న తండాప్రజలు

పాతతండాలో రసాభాస

- జాబితాల్లో అనర్హుల పేర్లు ఉండటంతో ప్రజల ఆగ్రహం
- జీపీ కార్యాలయం ఎదుట మహిళల ఆందోళన

ఇనుగుర్తి: మండలంలోని పాతతండా గ్రామ పంచాయతీలో ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రారంభోత్సవ సభ ఆదివారం రసాభాసగా మారింది. ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాల్లో అనర్హుల పేర్లు ఉండడంతో తండావాసులు అధికారులను నిలదీశారు. భూములు ఉన్నవారు ఉన్నారని ఒక్కసారిగా అధికారులపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకే ఇంట్లో రెండేసి ఇళ్లు రావడంపై ప్రశ్నించారు. గిరిజన మహిళలు గ్రామపంచాయతీ ముందు కొద్దిసేపు ఆందోళనకు దిగారు. త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేసేది లేదని, ఎన్నికల ప్రచారానికి తండాకు వస్తే ప్రతిఘటిస్తామని వారు హెచ్చరించారు. మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రారంభం కావాల్సిన సభ ఎమ్మెల్యే మురళీనాయక్ రాకకోసం గంటల తరబడి ఆలస్యం చేయగా తండావాసులు, అధికారులు పడిగాపులు కాశారు. కాగా, ఇదే సమయంలో గుడూరు బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, పాతతండా వాసి ఇస్లావత్ చందు ప్రొసీడింగ్ కాపీలను సిద్ధం చేయగా, వారు చెప్పిన వారికే పథకాలు అందించారని ఆరోపించారు. ఈ క్రమంలో అధికారులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.